# బీరప్పగడ్డ ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం: రాచకొండ శివకుమార్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి22:** ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,భాజపా యువ నాయకుడు రాచకొండ శివకుమార్ అన్నారు.బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్‌లో శ్రీ అభయ ట్రస్ట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. **యువత రాజకీయాల్లోకి రావాలి: తాడూరి శ్రీనివాస్** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఎంబిసి మొదటి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ...సమాజ సేవలో రాచకొండ శివకుమార్ వంటి యువ నాయకులు ముందుండటం అభినందనీయమన్నారు.రాజకీయాల్లో యువతకు సరైన అవకాశాలు లభిస్తే వారు సమాజానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే అవకాశం ఉంటుంది అని అన్నారు.భవిష్యత్తు రాజకీయాలకు ఇటువంటి సేవాభావం ఉన్న యువ నాయకత్వం ఎంతో అవసరం అని ఆయన పేర్కొన్నారు.చిలకనగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గొనె శ్రీకాంత్ కూడా శివకుమార్ సేవా దృక్పథాన్ని కొనియాడారు. **అందుబాటులో నిపుణులైన వైద్యులు:** వైద్య శిబిరంలో వందలాది మంది స్థానికులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ప్రధానంగా రక్తపోటు (బీపీ), షుగర్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలను వైద్యులు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.నిపుణులైన వైద్య బృందం పాల్గొని ప్రజలకు తగిన ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా రాచకొండ శివకుమార్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కాపాడటం మాటల్లో కాదు చేతల్లో చూపించాలనేదే మా నమ్మకం అని అన్నారు.బీరప్పగడ్డ అభివృద్ధి,సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం అని స్పష్టం చేశారు.





# చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టాలి




## • మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత వినతి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి22:** చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్ల అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కోరారు.ఈ మేరకు ఆమె ఆదివారం తార్నాకలోని హుడా కాంప్లెక్స్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గీత ప్రవీణ్ కమిషనర్‌తో మాట్లాడుతూ..నాచారం చెరువు సుందరీకరణ కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రూ.30 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు.చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క వల్ల స్థానికులు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యుద్ధ ప్రాతిపదికన నీటిని ఖాళీ చేయించి గుర్రపు డెక్కను తొలగించాలని కోరారు. అలాగే డివిజన్లలో డ్రైనేజీ పైపులైన్ల పనులు పూర్తయిన చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని,వరద నీటి కాలువల (స్టార్మ్ వాటర్ డ్రైన్స్) నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరలో నిధుల కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణ గౌడ్,శ్యామ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన 6000 పెన్షన్ పెంపు హామీ అమలు కోసం ఉద్యమం..

## స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటం

## బడ్జెట్లో వికలాంగులకు నిధులు పెంచాలి

## ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

## ఎన్.పి.ఆర్.డి 16వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణలో వక్తలు



**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి, 22:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం,స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటలు ఉధృతం చేస్తామని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసంఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈరోజు వలిగొండ మండలం నాగార గ్రామంలో వలిగొండ టౌన్ మార్కెట్ చర్చి ఎన్ పి ఆర్ డి 16వ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా జెండా ఆవిష్కరణ ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ఎగిరేశారు ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి వన ఉపేందర్ మాట్లాడుతూ జాలి, దయ, కరుణ మాకొద్దు, మా హక్కులు మాకు కావాలి అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేయడానికి 2010ఫిబ్రవరి 21-22 తేదీల్లో ఎన్ పి ఆర్ డి కలకత్తా పట్టణంలో ఏర్పడిందని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందని అన్నారు. పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేసిందని అన్నారు. 2016 ఫ్రాణ చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డ్స్,రైల్వేలో సౌకర్యాలు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చడం, నేషనల్ ఇన్స్టిట్యూట్ విలీననికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయాలు సాధించిందని అన్నారు.మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు. పెన్షన్ 6000 లకు పెంచడం తో పాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.బడ్జెట్లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నాయని 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 21నుండి 28వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వికలాంగులను ఐక్యం చేసి పోరాటాలు నిర్మించడంలో సంఘం అగ్రబాగానే ఉందని అన్నారు. అదేవిధంగా ఈనెల 25 న వికలాంగుల సమస్యలను పరిష్కారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు మహాధర్నా జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఎన్ పి ఆర్ డి మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి నాగారం గ్రామ కార్యదర్శి గోల శ్రీను బుంగ జానయ్య బుంగ మారయ్య రావుల మారయ్య కట్ట ఎల్లమ్మ భాజ ఎల్లమ్మ వలిగొండ టౌన్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ కాలనీ కార్యదర్శి ఎదురుగట్ల రవి కాలనీ కోశాధికారి రేవెల్ల సోనామితి రేవల్ల నరసింహ ఎదురుగట్ల ఆనందరావు మోతే చంద్రమ్మ ఎదురుగట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు బాధితుల భారీ ధర్నా





**తొలి అక్షరం/ మేడిపల్లి/ ఫిబ్రవరి 22:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ పరిధిలోని వక్ఫ్ బోర్డు బాధితులు ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. బోడుప్పల్ మున్సిపల్ శివారులో దాదాపు 300 ఎకరాల భూమిని వక్ఫ్ బోర్డ్ కిందికి వస్తుందని ఇందులో క్రయవిక్రయాలు జరిపడానికి వీలు లేదని, ఇక్కడ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని కొంతమంది సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫలితంగా 2018 నుంచి ఇక్కడ రిజిస్ట్రేషన్ లను నిలిపివేశారు. దీంతో ఇక్కడ ప్లాట్లుకొన్న యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షలు వెచ్చించి ప్లాట్లు కొన్నామని ఎంతో కష్టపడి ఇండ్లు నిర్మించుకున్నామని కానీ వక్ఫ్ బోర్డ్ పేరుతో తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. 300 ఎకరాల స్థలంలో వందలాది మంది కుటుంబాలు ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నామని ప్రభుత్వం చొరవ చూపి తమకు న్యాయం చేయాలని కోరారు. బోడుప్పల్ ప్రధాన రహదారి వెంట భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.

# చాత్తాద శ్రీవైష్ణవ రాష్ట్ర కమిటీకి ఎన్నికలు



**తొలి అక్షరం/ మేడిపల్లి/ ఫిబ్రవరి 22 :** చాత్తాద శ్రీవైష్ణవ సంగం రాష్ట్ర కమిటీకి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ శివారులో నూతనంగా నిర్మిస్తున్న సంఘ భవన ఆవరణలో ఈ ఎన్నికలను నిర్వహించారు. సంఘం నియమాల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘ సభ్యులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని రాష్ట్ర కమిటీని ఎన్నుకుంటారని ఎన్నికల అధికారులు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ ఎన్నికల్లో దాదాపు నాలుగు వేలకు పైగా మంది సంఘ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారని, త్వరలోనే ఓట్ల లెక్కింపు నిర్వహించి నూతన కమిటీని ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వేణుమాధవ్ ,, వెంకటేష్ ఇతర ప్రతినిధులు ఎన్నికలను పర్యవేక్షించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 22:** రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన మిరియాల పరశు రాములు విజయ లలిత కుమార్తె వివాహానికి నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు బొక్క. మాధవరెడ్డి గ్రామ సర్పంచ్ గొలుసుల. సత్తయ్య యాదవ్ నాతి .నరేష్ బాసాని. పరుశురాం బెల్లి .వినయ్ తిరుమలేష్ కృష్ణ అచ్చాలు పాల్గొన్నారు

# కుంకుడు పాముల సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్‌ని సన్మానించిన నాయకులు

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 22:** రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ను యువజన నాయకులు వలిగొండ శ్రీనివాస్ సన్మానించినారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి మాజీ మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి నాయకులు తిరుమలేష్ కృష్ణ అచ్చాలు తదితరులు పాల్గొన్నారు




## యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ యువజన నాయకుడు మచ్చ నవీన్



**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి 22:** యూరియాను పాత పద్ధతిలో, సరిపడా బస్తాలను షాపులోనే విక్రయించే విధంగా, ఉండాలని డిమాండ్ చేశారు ఫోన్ ద్వారా యూరియాని బుక్ చేయడం వారికి రాలేక నానా అవస్థలు పడుతున్నారు, వెంటనే ఫోన్ యాప్ ను రద్దుచేసి, పాత పద్ధతిలో యూరియాను అందించాలని రైతులను బాధ పెట్టిన ప్రభుత్వం, ఎన్నటికీ ముందు పడదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 22:** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని రామన్నపేట మండలం భోగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోగు సత్తయ్య కుమారుడి వివాహ రిసెప్షన్‌కు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్ నాయకులు అమరేందర్ రెడ్డి కృష్ణ పాల్గొన్నారు


## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేముల వీరేశం నకిరేకల్ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 22:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని రమేష్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,లిబినకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి సర్పంచ్ గరిక సత్యనారాయణ మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పసి బిడ్డ మరణానికి కారణమైన వారిపై తక్షణం కఠిన చర్య తీసుకోవాలి

**- వారిపై హత్యా నేరం కేసు మరియు ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి: బీసీ జేఏసీ షాద్ నగర్, చైర్మన్ టీజీ. శ్రీనివాస్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 22:** పసి బిడ్డ మరణానికి కారణమైన వారిపై హత్యా నేరం కేసు మరియు ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. తక్షణం కఠిన చర్య తీసుకోవాలని బీసీ జేఏసీ షాద్ నగర్ చైర్మన్ టీ జీ శ్రీనివాస్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసి బిడ్డ మరణించడం అమానుషమని తెలిపారు. జాతరకు వెళ్లిన రజక దంపతులు గణేశ్ (రజక) , మౌనిక (దళిత మహిళ) రెండు నెలల వారి పసి బిడ్డ, తల్లి, చెల్లిపై దాడి చేయగా ఈ దాడిలో పాప ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమని తెలిపారు. కుల మదంతో ప్రవర్తించిన వారిని తక్షణమే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## పంచముఖ ఆంజనేయస్వామి నూతన ఆర్చి,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం కీర్తిశేషులు మల్లంపాటి కనకమ్మ నరసింహారెడ్డి,గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు మల్లంపాటి సంజీవరెడ్డి మరియు కుటుంబ సభ్యులు ప్రహరీ గోడ - ఆర్చ్ - శంకుస్థాపన (నిర్మాణ) భూమి పూజ కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ సందర్భంగా నెక్కొండ ప్రజల తరుపున సంజీవ రెడ్డి కుమారుడు డా॥ నర్సింహా రెడ్డి ని శాలువాతో సన్మానించారుఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ,రామాలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చోహన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మైనారిటీ నాయకులు షేక్ షేబ్బీర్, మహ్మద్ అన్వర్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,చల్లా వెంకట్ రెడ్డి ,చల్లా రాగోత్తమ రెడ్డి, కొనిజెటి బిక్షపతి, బత్తుల సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరాబోయిన రమేష్ చల్ల పాపి రెడ్డి,మెట్టు నరసింహ రెడ్డి, తాల్లూరి నరసింహ స్వామి,గరికపాటి కృష్ణారావు,సంపత్ రావు ఈదునూరి ప్రభాకర్,మోటం క్రిష్ణంరాజు, బుజంగారావు, గంధం సుధాకర్,ముప్వ వెంకటేశ్వరరెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి,కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రధాన కార్యదర్శి- రాణా ప్రతాప్ రెడ్డి


**● బిజెపి నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు నాయిని అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 22:**వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం, నెక్కొండ మండలం,బొల్లికొండ గ్రామ యువమోర్చా నాయకులు లిబానోత్ పవన్ కళ్యాణ్ - నిఖిల ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్,సీనియర్ నాయకులు దామరచర్ల రామారావు, తాళ్లూరు లక్ష్మయ్య,రాంపల్లి రాజగోపాల్ ,కేక్కర్ల అనిల్, ఉల్లెంగుల రాజు, మందారపు నాగరాజు, తక్కలపల్లి రాకేష్ రావు, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ ,ఎస్టీ మోర్చా నాయకులు బానోత్ రాజేందర్ ,యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్, సందీప్ , బొల్లికొండ గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం చుట్టు పడారి గోడ నిర్మాణానికి శంకుస్థాపన

**● నెక్కొండ మండల మాజీ పి, ఏ,సి ఎస్, చైర్మన్ మారం రాము.**





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 22:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానానికి కీర్తిశేషులు మల్లంపాటి కనకమ్మ నరసింహారెడ్డి ల జ్ఞాపకార్థం కుమారుడు మల్లంపాటి సంజీవరెడ్డి వీరి కుమారుడు డాక్టర్ నరసింహారెడ్డి లు వీరి కుటుంబ సభ్యుల దైవభక్తితో సుమారు 10 లక్షల రూపాయలతో గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుటకు అలాగే ముఖ ద్వారం నిర్మించుటకు గాను ఈ కుటుంబ సభ్యులు గొప్ప మనసుతో సొంత గ్రామానికి ఏదో విధంగా సహాయం చేయుటకు ముందుకు వచ్చిన వీరికి ఆ దేవుడు. అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంతోలిఉండే విధంగా దీవించాలని అలాగే మొన్నటికి మొన్న దళిత కుటుంబాలను అక్కున చేర్చుకొని ఎలాంటి స్వార్థం లేకుండా భోజనాలు పెట్టి చీర సారె పెట్టి దీవించడం జరిగింది. ఇలాంటి మంచి మనసులకు మేము అందరం రుణపడి ఉంటామని తెలియజేస్తూ ఇలాంటి గొప్ప కార్యక్రమానికి ముందుకు వచ్చిన మల్లంపాటి సంజీవరెడ్డి ని నెక్కొండ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఆంజనేయ స్వామి గుడికి శాశ్వత టెంట్ ధాత మారం రాము ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య నాయకులు శ్రీరంగం శ్రీనివాస్ సంపత్ రావు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది..

## శ్రీభద్రకాళి ఫ్రెష్ స్నేహ చికెన్ సెంటర్‌ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**● మార్కెట్ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్.**





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 22:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం వరంగల్ రోడ్డు కు నూతనంగా ఏర్పాటు చేసిన భూక్యా రాములు శ్రీ భద్రకాళి స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్,ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,కొనిజెటి బిక్షపతి,పత్తిపాక సర్పంచ్ లావుద్య సామ్యా, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరాబోయిన రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపిరెడ్డి, చల్లా రగోత్తం రెడ్డి,గరికపాటి కృష్ణ రావు,ఇదునూరి ప్రభాకర్,దొమ్మటి నారాయణ పసునూరి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోడం ఫంక్షన్ హాల్‌లో నూతన వదువరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 22:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు మినకంటి ప్రకాష్ రావు కుమార్తె గుంటుపల్లి కవిత విజయ్ ల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి,రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడియా తిరుమల్,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డితాల్లూరి నర్సింహా స్వామి ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు గరికపాటి,కృష్ణారావు మెట్టు నరసింహారెడ్డి మొవ్వ వెంకటేశ్వర రెడ్డి భక్తుల సుబ్బారెడ్డి నేతుల సారంగపాణి గరికపాటి శ్రీనివాసరావు, గట్ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సురేంద్రపురి కాలనీ ఫేస్- || రోడ్లు డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**● మెమోరాండం సమర్పించిన కంకణాల శ్రవణ్ రెడ్డి,ఇట్టే రవీంద్ర రెడ్డి,రామారావు**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం పరిధిలోని సురేంద్రపురి కాలనీ -2 లో రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో మేయర్ గుండు సుధారాణి తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,తొలుత బైక్ ర్యాలీగా కాలనీకి వెళ్ళగా తమ అభిమాన నాయకుడికి మహిళలు మంగళ హారతులతో డప్పు చప్పుళ్ళ నడుమ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.... సురేంద్రపురి కాలనీ-2 లోని రోడ్లు,డ్రైనేజీ సమస్యలు త్వరితగతిన ఒక్కొక్కటిగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.రోడ్లు డ్రైనేజీల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించింది.ఈ నిధులతో రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకుల సమన్వయం ద్వారా పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత కాలనీల ప్రజలకు రవాణా సౌలభ్యం,భద్రత,నీటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభించి,ప్రతీ కాలనీ,ప్రతి పౌరుడికి మరింత సౌకర్యం,మంచి జీవన ప్రమాణాలు అందించేలా చర్యలు చేపడతామన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా అభివృద్ధి చేసే వ్యక్తికి ప్రజా ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరు అండగా నిలవాలన్నారు.కాలనీ వాసులందరూ భవిష్యత్తు కోసం అనుసరించాల్సిన ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు.అభివృద్ధి,మౌలిక సౌకర్యాల పనులు వేగవంతంగా సాగేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అందరూ అండగా నిలువాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సురేంద్రపురి కాలనీ ఫేస్- ×× అధ్యక్షులు కంకణాల శ్రవణ్ రెడ్డి,కార్యదర్శి ఇట్టే రవీంద్ర రెడ్డి,కోశాధికారి రామారావు,ఇతర కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మహిళలు,యూత్,కాలనీ వాసులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# 4.5 కోట్ల రూపాయల నిధులతో పలు రోడ్లు డ్రైనేజీలు

## శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం పరిధిలో ప్రగతి నగర్, రాజ కాలనీ, LIC కాలనీ, ధీమని కాలని, FCI కాలని,సాయి కృష్ణ కాలనీ, సదాశివ కాలనీ,మారుతీ కాలనీ,సురేంద్ర పురి కాలనీ- 1,ఉషోదయ కాలనీ,సాయి నగర్ కాలనీ,సురేంద్రపురి కాలనీ -2,పోలీస్ కాలనీ,సప్తగిరి కాలని,పరిమళ కాలనీల లో సుమారు 4.5 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో మేయర్ గుండు సుధారాణి తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,తొలుత బైక్ ర్యాలీగా ప్రతి కాలనీకి వెళ్ళగా తమ అభిమాన నాయకుడికి మహిళలు మంగళ హారతులతో డప్పు చప్పుళ్ళ నడుమ ఘన స్వాగతం పలికారు.అనంతరం పరిమళ కాలనీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.... ప్రగతి నగర్, ఎల్ ఐ సి కాలనీ,సాయి నగర్,సురేంద్రపురి,పోలీస్ కాలనీ, ఎస్ సి కాలనీ,బ్యాంక్ కాలనీ,ఎఫ్ సి ఐ కాలనీ,సాయి కృష్ణ కాలనీ,సదాశివ కాలనీ,మారుతీ కాలనీ,సురేంద్రపురి కాలనీ-1,ఉషోదయ కాలనీ, సురేంద్రపురి కాలనీ-2,సప్తగిరి కాలనీ,పరిమళ కాలనీలలో రోడ్లు,డ్రైనేజీ సమస్యలు త్వరితగతిన ఒక్కొక్కటిగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.రోడ్లు డ్రైనేజీల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా 4.5 కోట్ల నిధులను కేటాయించింది.ఈ నిధులతో రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకుల సమన్వయం ద్వారా పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత కాలనీల ప్రజలకు రవాణా సౌలభ్యం,భద్రత,నీటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభించి,ప్రతీ కాలనీ,ప్రతి పౌరుడికి మరింత సౌకర్యం,మంచి జీవన ప్రమాణాలు అందించేలా చర్యలు చేపడతామన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా అభివృద్ధి చేసే వ్యక్తికి ప్రజా ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరు అండగా నిలవాలన్నారు.కాలనీ వాసులందరూ భవిష్యత్తు కోసం అనుసరించాల్సిన ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు.అభివృద్ధి,మౌలిక సౌకర్యాల పనులు వేగవంతంగా సాగేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అందరూ అండగా నిలువాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కేత్ మజ్దూర్ కాంగ్రెస్ వరంగల్ చైర్మన్,మాజీ ఏనుమాముల వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ టి వీరన్న,శ్రవణ్ రెడ్డి,రవీంద్ర రెడ్డి ,రామారావు, కొడిమాల వీరయ్య,బుచ్చిబాబుప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మహిళలు,యూత్,కాలనీ వాసులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి అమానుషం

### ఘటనపై బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**తొలి అక్షరం/భూపాలపల్లి ప్రతినిధి:** కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి ఘటనపై బాధ్యులైన అధికారులు,ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవి పటేల్ ల్ డిమాండ్ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ...కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసింది.ముఖ్యంగా ఆ దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం, మనసును కలిచివేసే దుర్ఘటన.ఈ అమానుష ఘటనను మా మీద జరిగినట్టుగానే భావిస్తూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ రజక సోదరుల కోసం అండగా నిలుస్తోందన్నారు.దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అవమానించడం,దాడి చేయడం మాత్రమే కాదు,ఆ హింసలో అమాయక శిశువు ప్రాణం పోవడం మానవత్వానికే మచ్చ అని అన్నారు.ఇటువంటి ఘటనపై బాధ్యులైన అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి,దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిలేనియెడల భూపాలపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో చేస్తామన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు,వారికి పూర్తి రక్షణ కల్పించే వరకు మా పోరాటం ఆగదు.సమాజంలో ఎవరికైనా కులం పేరుతో అన్యాయం జరిగితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందు నిలబడుతుంది.అమాయకపు రోజులు పోయాయి తిరిగి మీ రెడ్డి లను గుడిలోకి రాకుండ తరిమె రోజులు తెస్తాం ఈటె తో కొడితే పత్తర్ తో కొడతాం బిడ్డ అని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికల ప్రణయ్ రాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కౌటం సురేందర్ జిల్లా కార్యదర్శి మోటాపోతుల సమ్మయ్య జిల్లా నాయకులు ఏదునూరి స్వామి రజక పాల్గొన్నారు




# అంబేద్కర్ సెంటర్లో అగ్రవర్ణాల దిష్టిబొమ్మ దగ్ధం రాస్తారోకో

- రజాకార్లను ఎదిరించిన ఘనత రజకులది
- బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి ఘటనపై బాధ్యులైన అధికారులు,ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రాష్ట్ర నాయకుడు అంబాల అనిల్ డిమాండ్ చేశారు.అంబేద్కర్ సెంటర్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో అగ్రవర్ణాల దిష్టిబొమ్మ దగ్ధం రాస్తారోకో నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో రజక కులానికి చెందిన వారిపై కులాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చంపిన రెడ్డి కులస్థులను వెంటనే శిక్షించాలని అఖిలపక్ష రాష్ట్ర నాయకుడు అనిల్ అన్నారు. అంబేద్కర్ జంక్షన్లో నిరసన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని,సమాజంలో బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తెలిపారు.కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసింది.ముఖ్యంగా ఆ దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం, మనసును కలిచివేసే దుర్ఘటన.ఈ అమానుష ఘటనను మా మీద జరిగినట్టుగానే భావిస్తూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ రజక సోదరుల కోసం అండగా నిలుస్తోందన్నారు.దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అవమానించడం,దాడి చేయడం మాత్రమే కాదు,ఆ హింసలో అమాయక శిశువు ప్రాణం పోవడం మానవత్వానికే మచ్చ అని అన్నారు.ఇటువంటి ఘటనపై బాధ్యులైన అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి,దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి,లేనియెడల 33 జిల్లాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు అఖిలపక్షం ఆధ్వర్యంలో చేస్తామన్నారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు,వారికి పూర్తి రక్షణ కల్పించే వరకు మా పోరాటం ఆగదు.సమాజంలో ఎవరికైనా కులం పేరుతో అన్యాయం జరిగితే అండగా నిలబడుతుందన్నారు.అమాయకపు రోజులు పోయాయి తిరిగి మీ రెడ్డి లను గుడిలోకి రాకుండ గడీలలోకి తరిమె రోజులు వస్తాయని అని రజాకార్లను ఎదిరించిన చరిత్ర రజకులదని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడుతామని రజక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నూతన కంటి ఆనందం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సామాన్యులకు ఒక న్యాయం... అగ్రవర్ణాలకు మరొక న్యాయమా?

- కుల దాడిలో పసిబిడ్డ మృతి...
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి.బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 22:** కుల వివక్ష పేరుతో అమాయకులపై దాడులు కొనసాగుతుండడం సమాజాన్ని తలదించుకునేలా చేస్తోందని, చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలని బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన పసి బిడ్డను అత్యంత క్రూరంగా హతమార్చడం మానవత్వానికే మచ్చ అని మండిపడ్డారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. జాతరకు వెళ్లిన రజక దంపతులు గణేశ్, మౌనికతో పాటు వారి రెండు నెలల పసిబిడ్డ, తల్లి, చెల్లిపై కొందరు కుల మదంతో దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో పాప తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు విచారకం వ్యక్తం చేశాడు.అభం శుభం తెలియని చిన్నారిని కూడా కాపాడలేని సమాజం ఎలా అభివృద్ధి చెందుతుంది? అంటూ ప్రశ్నించారు. సామాన్యులకు ఒక న్యాయం, అగ్రవర్ణాలకు మరో న్యాయం అన్న భావన రావడం దురదృష్టకరమని సదర్ శీను అన్నారు.ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. కుల విద్వేషాలకు తావులేకుండా సమానత్వ సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# బీసీ జనసేన ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ తదితర కౌన్సిలర్లకు సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 22:** ప్రజలు ఆదరించి అభిమానించి తమ స్థానిక ప్రజాప్రతినిధులను గెలిపించుకున్నారని తద్వారా ప్రజాప్రతినిధులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప పిలుపునిచ్చారు. జాతీయ బీసీ జనసేన షాద్ నగర్ నియోజక వర్గ అధ్యక్షురాలు జక్కుల జలజ నాగరాజు, సన్ డ్రైవ్ రెస్టారెంట్ అధినేత నితీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ మరియు కౌన్సిలర్లు విశాలా విశ్వం, రాజు నాయక్, చాకలి పెంటయ్య, శిరీష అనిల్, సాదిక్ లను ఘనంగా సన్మానం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కత్తి చంద్రశేఖర అప్ప, జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్ సీనియర్ నాయకులు జమాల్పూర్ చందూలాల్ టౌన్ అధ్యక్షులు గడ్డమీద రమేష్ దంపతులు, అగ్గనూరు నందు, సీనియర్ బీసీ నాయకులు జూపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఇప్పలపల్లి గ్రామస్తుడు మృతి

- అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు బేరి శ్రీనివాసులు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 22:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పిప్పాలా అంజయ్య అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు బేరి శ్రీనివాసులు వెంటనే స్పందించి పిప్పాలా అంజయ్య అంత్యక్రియల నిమిత్తం రూ. 10.000/ మృతిడి కుటుంబ సభ్యులకు అందజేశారు. పిప్పాలా అంజయ్య మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బండోని గుడలో మల్లన్న బోనాల ఉత్సవం

- మల్లన్న స్వామి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 22:** నందిగామ మండలం బండోని గూడ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల ఉత్సవాలలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ విట్టల్,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, నాయకులు బంటారం మల్లేష్ గౌడ్ సమూలయ్య,జలగూడెం శ్రీశైలం,బండ అశోక్,బండ శ్రీను,బండ మల్లేష్,జెట్ట మహేందర్,ఇంటెనుక శ్రీశైలం,రత్నం,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బచ్చలి నరేష్‌కు ఘన సన్మానం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 22:** నోబెల్ పార్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ బచ్చలి నరేష్ విజయం పొందిన సందర్భంగా పెద్ద ఎత్తున సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, విశ్వశాంతి తాసిల్దార్ రామారావు, వెంకటేష్, మల్లికార్జున్, మురళి,రవి ప్రకాష్,భగవాన్ దాస్,సుబ్బారావు,ఆఫీసర్స్ కాలనీ చెందిన తిరుపతి గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జమాఆతె ఇస్లామీ హింద్ శాఖ ఆధ్వర్యంలో రమజాన్ కిట్ల పంపిణీ

**తొలి అక్షరం/నంద్యాల ఫిబ్రవరి 22:** స్థానిక జమాఆతె ఇస్లామీ హింద్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు రమజాన్ కిట్లను పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ సమద్ వీటిని అందజేస్తూ.. దాతల సహకారంతో సుమారు రూ. 2.50 లక్షల విలువైన నిత్యావసర వస్తువులను 250 కుటుంబాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. తక్కువ ధరకే కిట్లను అందించిన గోల్డెన్ బేకరీ యాజమాన్యాన్ని ఆయన అభినందిం చారు. ముస్లింలు తమ జకాత్ నిధిని సేవా కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు.జిల్లా బాధ్యులు హాఫీజ్ షోయబ్ జమా, ముస్తఫా, జకరియా, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

